■ శుభాకాంక్షలు



శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎన్నికైన మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహ గౌడ్. – ఆర్కేపురం, అక్టోబర్16



చైతన్యపురి పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్‌రావును మార్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి తదితరులు. – ఆర్కేపురం



సైదాబాద్ డివిజన్ పరిధిలోని వీకే దాగేనగర్ కాలనీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వనమోదులో పాల్గొన్న బీజేపీ నాయకులు కాసం వెంకటేశ్వర్లు, భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – సైదాబాద్, అక్టోబర్ 16

# బీర్ బాటిల్ తో దాడి

● గాయాలపాలైన పారిశుధ్య కార్మికుడు ● ఆస్పత్రికి తరలింపు ● కార్మికుల నిరసన



సింగరేణికాలనీలో నిరసన తెలియజేస్తున్న పారిశుధ్య కార్మికులు



బీర్ సీసా వేయటంతో గాయపడ్డ కార్మికుడు మహేందర్

సైదాబాద్, అక్టోబర్ 16: సింగరేణికాలనీ వాంబే క్వార్టర్స్‌లో పనిచేసే పారిశుధ్య కార్మికుడిపై స్థానికులు బీర్ బాటిల్ వేశారు. దీంతో గాయపడ్డ కార్మికుడిని జీహెచ్ఎంసీ సిబ్బంది ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స చేయించారు. ఈ సందర్భంగా స్థానికంగా పనిచేసే పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ.. రోజు మాదిరిగానే బుధవారం వాంబే కార్వార్ట్స్‌లో మహేందర్ అనే కార్మికుడు పనిచేస్తుండగా పైనుంచి అతనిపై ఖాళీ బీర్ బాటిల్ వేశారు. గతంలో కూడా కింద పనిచేస్తున్న కార్మికుడిపై గంజి పోయడం, కొబ్బరి బొండాలు, చెత్త సంచులు కింద పడేయటం వంటి చర్యలకు పాల్పడ్డారని.. వాంబే క్వార్టర్స్‌లో పనిచేయాలంటే భయపడాల్సిన పరిస్థితులున్నాయని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తాము ఎంతో శ్రమించి చెత్తను తొలగించి శుభ్రం చేస్తుంటే.. తమపై ఇటువంటి చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఇక్కడ పనిచేయాలంటే ఇబ్బందికరంగా ఉందని, ఇప్పటికైనా ఇటువంటి చర్యలకు పాల్పడే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# కిన్నెర మొగులయ్య స్థలంలో ప్రహరీ కూల్చిన వ్యక్తి రిమాండ్

● పరారీలో మరో ముగ్గురు వ్యక్తులు

హయత్‌నగర్, అక్టోబర్ 16: పద్మశ్రీ అవార్డు గ్రహీత దర్శనం మొగులయ్య, అలియాస్ కిన్నెర మొగులయ్యకు తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రహరీ కూల్చిన ఓ వ్యక్తిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు. బుధవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా, లింగాల మండలం, అవుసలికుంట గ్రామానికి చెందిన దర్శనం మొగులయ్య, అలియాస్ కిన్నెర మొగులయ్య(72), కళాకారుడు రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో నివాసముంటున్నాడు. తెలంగాణ ప్రభుత్వం మూడేళ్ల క్రితం హయత్‌నగర్ మండల కేంద్రంలోని సర్వే నం.159లో 600 గజాల స్థలాన్ని కేటాయించింది. అదే స్థలానికి లబ్ధిదారుడు మొగులయ్య ప్రీకాస్ట్‌తో కంపౌండ్ వాల్‌ను నిర్మించుకున్నాడు. అప్పుడప్పుడు అట్టి స్థలాన్ని పరిశీలించి వెళ్తుంటాడు. వనస్థలిపురంనకు చెందిన డాక్టర్ భవనం బ్రహ్మారెడ్డి హయత్‌నగర్‌లోని సర్వే నం.206లో ప్లాటును కలిగి ఉన్నాడు. ఈనెల 9న బ్రహ్మారెడ్డి, డ్రైవర్ ఆది గోవర్ధన్, కార్మికులు ఎస్.లక్ష్మయ్య, లక్ష్మయ్యను వెంట తీసుకెళ్లి కిన్నెర మొగులయ్యకు కేటాయించిన స్థలంలోని ప్రీకాస్ట్ కంపౌండ్ వాల్‌ను కూల్చివేశారు. బాధితుడు మొగులయ్య ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు నిర్వహించి నిందితుడు డాక్టర్ భవనం బ్రహ్మారెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురు పరారీలో ఉండగా గాలింపు చర్యలు చేపట్టారు. కేసు దర్యాప్తును చేదించిన హయత్‌నగర్ పోలీసులను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అభినందించారు.

**బహిరంగ ప్రకటన**

శ్రీ ఎం.పరమేశ్వర రావు అలియాస్ మజ్జి పరమేశ్వర రెడ్డి, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయి, ఇంటి నెం. 8-6-560, శ్రీనివాసపురం కాలనీ, వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పిన్‌కోడ్ నెంబర్-500 070. అల్మాస్‌గూడ గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం అల్మాస్‌గూడ గ్రామంలోగల ప్లాట్ నెంబర్ 501, 275 చ.గజాలుగల సర్వే నెంబర్లు 94, 95, 96, 97 మరియు 103 బాలాపూర్ మండలం, అల్మాస్‌గూడ గ్రామంలోని రంగారెడ్డి జిల్లా సరిహద్దులు కలిగిన ప్లాట్ లింక్ డాక్యుమెంట్ 6133/1981, తేది: 21 ఆగస్టు, 1981, సబ్-రిజిస్ట్రార్ హయత్ నగర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడినది. ఇట్టి లింక్ డాక్యుమెంట్ 30 మార్చి, 2024 రోజున శ్రీనివాసపురం కాలనీ నుండి ఎన్.జి.ఓస్ కాలనీ, వనస్థలిపురంకు బైక్‌పైన వెళుతుండగా పడిపోయినవని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. **ప్లాట్‌కు సరిహద్దులు:** ఉత్తరం: 20 ఫీట్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెంబర్ 510, తూర్పు: ప్లాట్ నెంబర్ 502, పడమర: ప్లాట్ నెంబర్ 500. సదరు అస్తి రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 6133/1981 హయత్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడినది. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింద చూపబడిన సంతకందారుకు తెలియజేయగలరని నా క్లయింట్ ఉద్దేశిస్తున్నారు.

సం/- మెట్టు గోవర్ధన్ రెడ్డి, అడ్వకేట్
ఇం.నెం. 8-107/9, నరసింహపురి కాలనీ, సరూర్ నగర్, హైదరాబాద్, **ఫోన్: 9440485846.**

# జలమండలి ఎండీని కలిసిన ఎమ్మెల్యే బలాల



సైదాబాద్, అక్టోబర్ 16: మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని అపరిష్కృత తాగునీటి, మురుగునీటి వ్యవస్థల ఆధునీకరణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల బుధవారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసి అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న తాగునీటి, మురుగునీటి వ్యవస్థల ఆధునీకరణ పనులను చేపట్టాలని, ఇప్పటికే కొనసాగుతున్న పనులను వేగవంతం చేయాలని, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను పూర్తిచేసి నిధులను మంజూరు చేయాలని కోరారు. మలక్‌పేట నియోజకవర్గ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మరో తాగునీటి నూతన రిజర్వాయర్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కోరామని, అందుకు జలమండలి ఎండీ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

# దసరా మేళాను జయప్రదం చేయాలి

*వనస్థలిపురం, అక్టోబర్ 16: పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే దసరా మేళాను విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం వనస్థలిపురంలోని పార్టీ కార్యాలయంలో నిర్వాహకులు ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20న ఆటోనగర్‌లోని హరిణ వనస్థలిలో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఎల్బీనగర్ అధ్యక్షుడు పున్న గణేశ్ నేత, మేళా అధ్యక్షుడు కౌకుట్ల రవితేజ, గడ్డం లక్ష్మినారాయణ, నారం రవీందర్, జిల్లా జగన్నాథం, దోర్నాల చంద్రమౌళి, చిట్టిప్రోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.*



మధుయాష్కీ గౌడ్‌కు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న పద్మశాలి సంఘం ప్రతినిధులు

## నేడు అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభోత్సవం

సైదాబాద్, అక్టోబర్ 16: చావునీ డివిజన్ పరిధిలోని చంచల్‌గూడ పిల్లిగుడిసెల డబుల్ బెడ్ డిగ్రిటీ హౌసింగ్‌కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఉదయం మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ అబ్దుల్లా బలాల ప్రారంభిస్తారని మహిళా శిశు సంక్షేమశాఖ చార్మినార్ ప్రాజెక్టు సీడీపీఓ పావని ఒక ప్రకటనలో తెలిపారు.

# మూఢ నమ్మకాల కలకలం

● క్షుద్ర పూజలు చేస్తున్నారంటు పోలీసులకు ఫిర్యాదు

● కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మీర్‌పేట పోలీసులు

బడంగ్‌పేట, అక్టోబర్ 16: మీర్‌పేటలో క్షుద్ర పూజల కలకలం మొదలైంది. రాత్రి సమయంలో వింత పూజలు చేయడం, పూజ సామగ్రిని ఇండ్లలోకి విసిరేయడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎస్ఎల్‌నెస్ కాలనీలో ఓ ఇంట్లో చేతబడి చేసిన వస్తువులు ఉన్నాయంటూ.. స్థానికులు ఫిర్యాదు చేశారని మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగార్జున తెలిపారు. ఇంట్లో కుంకుమ, పసుపు, నిమ్మకాయలు, గాజులు, బొమ్మలతో కూడిన తెల్లటి వస్త్రాన్ని తన ఇంటిలో విసిరేసి వెళ్లారంటూ ఆ ఇంటి యజమాని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యప్తు చేస్తున్నామని తెలిపారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that Sri Baindla Yadaiah @ Endrapally Yadaiah, S/o. Late Parushaiah, Aged 65 years, Occ: Business, R/o. H.No. 3-1-490/1, Navodaya Colony, Bahadurguda, L.B.Nagar, Hyderabad-500 035, Ranga Reddy District, Telangana State is an absolute owner of the H.No. 3-1-490/1 (Old 3-1-484 and previous H.No. 3-1-101/9), Plot No. 12, Southern Part, having a plinth area of 600 Sq.Ft. approximately on land admeasuring 125 Sq.Yards or 104.5 Sq.Mtrs. out of total land admeasuring 250 Sq.Yards in Sy.No. 1, 3 & 4, situated at Dhanapuram, Navodaya Colony, Bahadurguda Village, Saroornagar Revenue Mandal, L.B.Nagar Municipality, Ranga Reddy District, Telangana State, hereinafter referred as 'the said property' and offered to sell 'the said property' and my client Sri Vadla Akhil Kumar, S/o. Dr. Vadla Kalidas, Aged 33 years, Occ: Software Employee, presently Residing in 5325, Donehooct, Alpharetta, G.A., 30005, rep. by his G.P.A., Smt. Shilpa Raparthi, W/o. Akhil Kumar Vadla, Aged 33 years, Occ: Pvt. Employee, R/o. H.No. 11-5-91/17, Krishnanagar, Road No. 2A, Near Sai Function Hall, Saroornagar, L.B.Nagar, Ranga Reddy District, Telangana State, agreed to purchase the same for valuable consideration and entered into an Agreement of Sale. Therefore, my client do hereby calling upon the general public if any one has any title, rights, claims, etc., over the said property, please contact and inform to the below given address on or before 31st day of October, 2024 or other wise, no claims or transactions are entertained you will be held responsible for all the costs and consequences that arise thereof.

**Sd/- B.D. RAJU,** Advocate
H.No. 16-120, Flat No. 102, Swathi Towers, Sai Baba Temple Road, Dilsukh Nagar, Hyd-60, **Cell: 98490 26577.**

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవు



రోడ్లపై చెత్త వేసిన వారికి జరిమానా విధిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి

బడంగ్‌పేట, అక్టోబర్ 16: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు తప్పవని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి హెచ్చరించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ సమీపంలో నాలాపై చెత్త వేస్తున్న వారిని పట్టుకొని రూ.5000 జరిమానా వేసినట్లు పేర్కొన్నారు. తడి పొడి చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోల్లో మాత్రమే చెత్త వేయాలని తెలిపారు. ఖాళీ స్థలాలు, రోడ్లు, పార్కులు, నిర్మానుష ప్రదేశాలు, చెరువుల్లో ఎవరైనా చెత్త వేస్తే చర్యలు తప్పవన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని.. మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాలని కోరారు.

# రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 16: రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి తెలిపారు. రోడ్ల అభివృద్ధిలో భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల రోడ్లకు రూ.13.69కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కందుకూరు గ్రామం నుంచి దెబ్బడగూడ వరకు రూ.2.50కోట్లు, కొలనుగూడ రోడ్డుకు రూ.1.50కోట్లు, నేదునూరు, జడ్పీ రోడ్డు నుంచి మద్దెలకుంట తండా వరకు రూ.7కోట్లు, గఫూర్‌నగర్ నుంచి జైత్వారం వరకు రూ.3కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో రోడ్డు అభివృద్ధితో పాటు విస్తరణ, కల్వర్టుల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి జంగారెడ్డితో పాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కో-ఆర్డినేటరు ఎండీ అఫ్జల్ బేగ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ తీగల జగదీశ్వర్‌రెడ్డి, ఏనుగు జైపాల్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, రవి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా పాండు

కందుకూరు, అక్టోబర్ 16: తిమ్మాపూరు గ్రామానికి చెందిన మంద పాండును ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమించి.. నియామకపత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అందజేశారు.





నార్సింగిలో జరిగిన కార్యక్రమానికి హాజరైన కౌన్సిలర్ ఉషారాణిని సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు


## 'మానవ అక్రమ రవాణా నిర్మూలన బాధ్యత'

మణికొండ, అక్టోబర్ 16 : మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి రూపుమాపేందుకు కృషిచేయాలని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నార్సింగి మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రజ్వల స్వచ్ఛంద వ్యవస్థాపకురాలు పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్, సంస్థ కో – ఆర్డినేటర్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. సంస్థ ద్వారా 28 ఏండ్ల నుంచి అనేక కార్యక్రమాలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అన్నిశాఖల సహకారంతో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ అందించి గ్రామాల్లో కూడా కార్యక్రమాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శిక్షణలో భారతీయ న్యాయసంహిత, బాల్య వివాహాల నిషేధ చట్టం, టోల్ ఫ్రీ నంబర్స్ 1098 (చైల్డ్ లైన్), 100 (పోలీస్), 181 (మహిళా హెల్ప్ లైన్), 1930 (సైబర్ క్రైం), సైబర్ వెబ్‌సైట్ల ద్వారా ఏవిధంగా ఫిర్యాదు చేయాలో నేర్చుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కోమలి, జ్యోతి, ప్రజ్వల ప్రతినిధులు అంబర్‌సింగ్, చెన్న కేశవ్, జిల్లా కో– ఆర్డినేటర్ శ్రీకాంత్, అశ్రిత, ఎన్జీవో ప్రతినిధి ఉమా మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ సుధారాణి పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

హిమాయత్‌నగర్, అక్టోబర్16 : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు బుధవారం ఓప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ కులగణన చేయాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు అంశాలపై 28న బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు బీసీలు అధికసంఖ్యల్లో హాజరుకావాలని పిలుపు నిచ్చారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మధుసూదన్‌రెడ్డి



స్పీకర్ గడ్డం ప్రసాద్ సమక్షంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకుంటున్న మధుసూదన్ రెడ్డి

బడంగ్‌పేట, అక్టోబర్ 16: రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి బుధవారం బడంగ్‌పేటలోని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, ప్రకాశ్ గౌడ్, మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, గ్రంథాలయ జిల్లా సెక్రటరీ మనోజ్ కుమార్ సమక్షంలో రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్ రియాజ్ ప్రమాణ స్వీకారం చేయించారు. సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై గ్రంథాలయాన్ని సందర్శించి.. నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ రఘుకుమార్, సిబ్బంది స్పీకర్‌ను సత్కరించారు.





## గ్రంథాలయం ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు..

జిల్లా గ్రంథాలయ ప్రాంగణం మొత్తం కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు, బ్యానర్లతో నింపేశారు. డీజే సౌండ్‌తో దూందాం కళాకారులు పాటలు పాడారు. ఇది అధికారిక కార్యక్రమమా..? లేక కాంగ్రెస్ పార్టీ సభనా అంటూ ప్రజలు చర్చించుకున్నారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఆటంకంగా మారింది. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చికల మధుసూదన్ రెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తుర్కయంజాల్ చైర్మన్ నీరంజన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి సన్మానం చేస్తున్న మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మోహన్‌రెడ్డి. విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సురుసాని రాంరెడ్డి, చంద్రారెడ్డి.ల – కందుకూరు, అక్టోబర్ 16

## తడి -పొడి చెత్తను వేరుచేయాలి

మణికొండ, అక్టోబర్ 16: తడి, పొడి చెత్తను వేరు చేసేలా చర్యలు తీసుకోవాలని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలోని జంట మున్సిపాలిటీల చెత్త డంపింగ్‌యార్డు కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌తో కలిసి కంపోస్టు ఎరువుల తయారీని పరిశీలించారు.

# జీహెచ్‌ఎంసీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి



పారిశుధ్య కార్మికులకు విజయదశమి కానుకలను అందజేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 16: కాలనీల పరిశుభ్రతలతో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి లెక్చరర్స్‌కాలనీలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్మికులకు విజయదశమి పండుగ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి రోజు కాలనీల్లో పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పారిశుధ్య పనులతో ప్రజలు ఆరోగ్యవంతంగా జీవించగలుగుతున్నారని తెలిపారు. వర్షం, ఎండ వేడిమి, చలితో సంబంధం లేకుండా ఉదయాన్నే కాలనీలకు చేరుకుని చెత్త, చెదారాన్ని తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులకు చిన్నపాటి చేయూతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ శ్రీనివాస్, కాలనీవాసులు కొప్పుల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కృష్ణయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

It is hereby informed to the general public that my client Sri M.Ramesh Reddy, S/o. Shiva Reddy, R/o. Flat No. 301, Shubodaya Heights, Chanakyapuri, L.B.Nagar, Ranga Reddy, Telangana State-500 068, prepared to enter into an agreement of sale with M/s The SBH Employees' Cooperative Housing Society Limited, rep. by its President T.Sanjeeva Rao and General Secretary K.Venkoba Rao, in respect of open Plots No. 148, 149, 161 and 162, approximately admeasuring 1290 Sq.yards in Sy.Nos. 5/1, 6, 7 & 8, situated at Bahadurguda Village, L.B.Nagar, Saroornagar Mandal, Ranga Reddy District (hereinafter referred as the above said property) and my client was successful bidder quoting at high price to purchase the above said property. As such, my client is prepared to enter into an agreement of sale deed by paying advance amount or sale deed by paying total sale consideration to the above said society, in respect of the above said property. Hence, the general public are hereby invited to submit their objections, if any, in the below mentioned address within 15 (Fifteen) days from the date of this publication.

**Sd/- M/s Konda's Law Chamber, Konda Srinivas & Co.,** Advocates
Off: 3-3-222, L.B.Nagar, Hyderabad-74,
**Mobile: 9030923923.**

**HIGH COURT FOR THE STATE OF TELANGANA AT : HYDERABAD**
**SA. No. 1 OF 2024**

**Between:**
Gajjala Janardhan Reddy and 2 others ...Appellants
And
F.C.I. Employee's Co-operative Housing Society Ltd. & others ...Respondents

To
3 Patnam Sridhar Reddy, S/o. P.Pentla Reddy, Aged About 40 Years Occ: Employee, R/o. H.No. 31207, Nimboliadda Hyderabad.
6 Sheetala Vijendra Kumar, S/o. S.Potharaju, Aged About 60 Years, Occ: Govt. Employee, R/o. Pamarru Village, Krishna District.
20 Lakmala Raj Kumar, S/o. L.Fakhir Chand, Aged About 50 Yrs., Occ: Government Service, R/o. H.No. 2366/10, Kishan Prasad Devdi, Shahalibanda, Hyderabad-500 065.
23 Dr. Ande Rajyalakshmi, W/o. Ch.Narayana, Aged About 55 Yrs., Occ: Govt. Doctor, H.No. 9484/1 35 145 Kakatiyanagar, Hyderabad-500 008.
24 Ponnuri Durgaprasad, S/o. Late P.Shastrulu Naidu, Aged About 56 years, Occ: Service, Plot No. 92, Abhyudaya Nagar Colony, Chintala Kunta, Hyderabad.
27 Rama Chandran, S/o. Not Known to Petitioner, Aged About Major, Occ: Nil, C/o. S.Ramnath, FCI Colony Phase I, Vanasthalipuram, Saroor Nagar Mandal, Ranga Reddy District.
28 Yedlapati Neeraja, D/o. YV Shivaji, Aged about 30 years, Occ: Student, H.No. 5459 Plot No. 61, Kamalanagar, Vanasthalipuram, Hyderabad-500 070.
29 Smt. K.Padmavathi, W/o. Sri Venugopal, Aged about 50 years, Occ: Household, R/o. H.No. 86167/290, Plot No. 290, Kharmanghat Village, Saroornagar Mandal, Ranga Reddy District.

Whereas the Appellant has filed above Second Appeal vide S.A.No. 1 OF 2024 on the file of Hon'ble High Court against the decree and Judgement in A.S.No. 53 of 2017 on the file of VIII Additional District Judge RR District at LB Nagar.

You are hereby summoned to appear in person or through your Pleader with your defence on 08-11-2024 at 10.30 A.M. before this Hon'ble High Court, failing which the matter will be heard in your absence.

(By order of the Hon'ble Court)
**SRINIVASA RAO PACHWA,** Advocate
#103, Venkatarama Towers, Basheerbagh, Hyderabad-29,
**Ph.No. 98480 44177.**
Counsels for Apellants